Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 212 | హైదరాబాద్ | గురువారం 25 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత బీమా!

## రూ.60 లక్షల నుంచి 2 కోట్ల వరకు 10 లక్షల మందికి ప్రయోజనం

### నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

మొదట ఈ పథకాన్ని కేవలం శాశ్వత ఉద్యోగులకే పరిమితం చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ తాజాగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వంటి తాత్కాలిక ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఖాతాల ద్వారా ప్రభుత్వ శాలరీ అందుకునే ప్రతి ఉద్యోగికీ ఈ బీమా రక్షణ లభిస్తుంది. దాదాపు 10 లక్షల ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనున్నారు. ఈ బీమా పథకం కోసం ఉద్యోగులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఏదైనా ప్రమాదంలో ఉద్యోగి మరణిస్తే, ఆ శాలరీ అకౌంట్ ఉన్న బ్యాంకు ద్వారా నామినీకి రూ. 60 లక్షల నుండి రూ. 2 కోట్ల వరకు బీమా పరిహారం అందుతుంది. పరిహారం మొత్తం ఒక్కో బ్యాంకు నిబంధనలను బట్టి మారుతుందని అధికారులు తెలిపారు. కొన్ని బ్యాంకులు రూ. 60 లక్షల నుండి రూ.1 కోటి వరకు ఇస్తామని అంగీకరించగా, ఎక్కువ వేతన ఖాతాలు కలిగిన బ్యాంకులు రూ. కోటి ఇవ్వనున్నాయి. ఒకవేళ విమాన ప్రమాదంలో ఉద్యోగి మరణిస్తే గరిష్టంగా రూ. 2 కోట్ల వరకు ఉద్యోగి నామినీకి పరిహారం లభిస్తుంది. గతంలో సింగరేణి ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఇప్పటికే 45 మంది ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం అందింది. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం తెలంగాణలో ఈ తరహా పథకాన్ని అమలు చేస్తోంది. సాధారణ మరణాలకు పరిహారం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఇంకా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ తమ గుర్తింపు కార్డులతో పెద్ద ఎత్తున తరలిరావాలని టీఎన్‌జీవో (ఆచీ+ూ) పిలుపునిచ్చింది. మరోవైపు, ఉద్యోగులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జూలై మొదటి వారంలో ఎల్బీ స్టేడియంలో

- మిగతా 2వ పేజీలో



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో వారికి తీపికబురు అందించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రతిష్టాత్మక 'ప్రమాద జీవిత బీమా పథకాన్ని' గురువారం ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఉద్యోగ సంఘాల సమక్షంలో ఈ పథకం అమలు కోసం 14 ప్రముఖ బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నాయి.



# ఉత్తరాదిన వర్షం

## మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు

ముంబై/ఇటానగర్, జూన్ 24: మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పలు నగరాలను ముంచెత్తుతున్నాయి. రహదారులు జలదిగ్బంధనంలో చిక్కుకొని జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. కొండచరియలు, చెట్లు, విద్యుత్ స్తంభా లు పలు చోట్ల కూలి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లకు కారణమైంది. బుధవారం ముంబైతోపాటు ఠాణె, పాల్గర్‌లలో భారీ వ ర్షాలు కురిశాయి. దీంతో అధికారులు పలు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ఆ దేశించారు. అంధేరిలోని సబ్‌వే పూర్తిగా నీటమునిగింది. దీంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ముంబైలోని వి క్రోలి వెస్ట్‌లో ఒక నివాస భవనం సమీపం లో నిర్మించిన నిలుపుగోడ కుప్పకూలింది. దాదర్ రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు నీట మునిగాయి. వర్షం కారణంగా కోపర్ఖైరానే ఘన్సోలి మధ్య రైల్వే ట్రాక్ బురదతో కోతకు గురైంది. ట్రాన్స్-హార్బర్ రైలు సేవలను తా త్కాలికంగా నిలిపివేశారు. వాతావరణం అ నుకూలంగా లేనందువల్ల

- మిగతా 2వ పేజీలో



# హోర్ముజ్ వద్ద రుసుము లేదు!

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### ఇరాన్ స్పష్టమైన హామీ ఇచ్చిందంటూ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 24: హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు ఎలాం టి రవాణా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ఈ విషయంపై సాక్షాత్తు ఇరాన్‌నే తమకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం తన 'ట్రూ త్ సోషల్' ద్వారా ప్రకటించారు. ఇరాన్ ఒక్క రవాణా రుసుమే కాదని, బీమా ఖర్చులతోపాటు ఇంకా ఏ విధమైన చార్జీలూ వసూలు చేయడం లేదని పేర్కొన్నారు. కొన్ని మీడియాల్లో ఆ రుసుములన్నింటినీ ఇరాన్ వ సూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని, అదంతా శుద్ధ అబద్ధమని కొట్టిపడే శా రు. ఇరాన్‌కు అమెరికా ఎలాంటి రుసుములు విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు ఇవ్వాల్సిన రుసుము మొత్తం పూర్తి గా తమ నియంత్రణలోనే ఉన్నట్లు వివరించారు. ఆ సొమ్మును అమెరికా రైతుల నుం చి మొక్కజొన్న, గోధుమలు, సోయాబీన్స్ కొనుగోలు చేసేందుకు వినియోగిస్తామని

- మిగతా 2వ పేజీలో



## కేంద్ర కేబినెట్‌లోకి

# డీకే అరుణ?

## ఏపీ నుంచి పురంధేశ్వరీ

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు పన్నుతోంది. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ మూడోసారి అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల కంటే ముందే కేంద్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని మోదీ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా పనితీరు సరిగ్గా లేని, అలాగే పదవీ కాలం ముగిసిన కొందరు మంత్రులను తప్పించి వారికి పార్టీ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ విషయమై ప్రధాని నరేంద్ర మోదీ నిన్ననే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

### తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు..

తాజాగా చేపట్టనున్న క్యాబినెట్ విస్తరణలో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత పెరగనుంది. తెలంగాణను టార్గెట్ చేసిన బీజేపీ

- మిగతా 2వ పేజీలో

# మెట్రో పీఠ ముడి..!

- మళ్లీ మొదటికొచ్చిన వ్యవహారం
- ఇప్పటికే పూర్తి కావొచ్చిన టేకోవర్ ప్రక్రియ
- కేంద్ర, రాష్ట్ర చర్చల్లో కొత్త ఏజెన్సీకి బాధ్యతలు
- మంజూరైన రుణమూ వెనక్కి..
- ప్రాజెక్టు భవితవ్యంపై ఆందోళన

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ చిక్కులు లేని ప్రయానం అందిస్తున్న మెట్రో ప్రయాణం భవిష్యత్‌లో ఏ దిశగా సాగనుంది. ప్రభుత్వం టేకొవర్ చేసిన మొదటి దశ ప్రక్రియ సజావుగా సాగుతుందా? ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండో దశ వైపు అడుగులు పడుతాయా? పడితే ఎంతకాలానికి.. అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య తాజాగా జరిగిన చర్చలు మెట్రో ప్రాజెక్టు భవితవ్వంపై ఆందోళనలను రేకిత్తిస్తున్నాయి.

### కీలక సమయం..

హైదరాబాద్ మెట్రో రైళ్లను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఎల్అండ్‌టీ నిర్మించి నిర్వహిస్తోంది. ఈ రైళ్లను నడపడం తమ వల్ల కావడం లేదని ఎల్అండ్‌టీ చేతులు ఎత్తివేయడంతో రేవంత్ నేతృత్వంలోని సర్కార్ మెట్రో మొదటి దశను టేకోవర్ చేయాలని నిర్ణయించింది.



ఇందుకోసం దాదాపు ప్రక్రియ మొత్తం పూర్తి చేసింది. మెట్రో రైలు ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి ప్రభుత్వ పరం కావాల్సిన కీలక తరుణంలో సరికొత్త మలుపులు తిరుగుతోంది. గతంలోనే ఐడీబీఐ క్యాపిటల్ సిఫార్సుల మేరకు మెట్రో ఫేజ్-1 ఆస్తుల విలువను

- మిగతా 2వ పేజీలో

## నేటి నుంచి

# ఓటరు వివరాల సేకరణ

### ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయనున్న బీఎల్‌ఓలు

- జూలై 24లోగా నింపిన ఫారాలను తిరిగి సమర్పించాలి
- అప్పుడే జూలై 31న ప్రచురించే ముసాయిదా జాబితాలో చోటు
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు/ దరఖాస్తుల స్వీకరణ
- ఆన్‌లైన్‌లో సైతం ఎన్యూమరేషన్‌కు అవకాశం



హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)--2026లో భాగంగా గురువారం నుంచి రాష్ట్రంలోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం..జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటా తిరిగి ప్రతి ఓటరుకు ఒక జత ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ

- మిగతా 2వ పేజీలో

# 'సర్'..వెరీ సీరియస్!

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సీరియస్‌గా తీసుకోవాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- తీరు మార్చుకోకపోతే మీ స్థానంలో కొత్తవారు
- అర్హులైన వారి ఓట్లు పోతే సహించేది లేదు
- పోయేది ఓటు మాత్రమే కాదు..
- సంక్షేమ పథకాలూ నిలిచిపోతాయి
- ఓట్లు తీసేసేవాళ్లు సమావేశాలు పెట్టుకుంటుంటే
- కాపాడాల్సిన వాళ్లు పెట్టుకోరా?
- మళ్లీ ఎమ్మెల్యే కావాలన్నా.. కొత్తగా ఎమ్మెల్యే కావాలన్నా 'సర్'ను తీవ్రంగా పరిగణించండి
- అన్ని నివేదికలూ నా దగ్గర ఉన్నాయి..
- 10 రోజులు సమయమిస్తున్నా
- మంత్రులకు సైతం సీఎం చురకలు ఎస్ఐఆర్‌పై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టి ఝలక్ ఇచ్చారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విషయంలో చాలామంది ఎమ్మెల్యేలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ వైఖరిని మార్చుకోకపోతే వారి స్థానంలో కొత్తవారిని పార్టీ ఇన్‌చార్జులుగా నియమిస్తామని హెచ్చరించారు. 'మీరు

- మిగతా 2వ పేజీలో

## కేంద్ర కేబినెట్‌లోకి డీకే అరుణ?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ఉత్తర తెలంగాణలో ఎంపీ స్థానాలను గెలుచుకుంది. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో దక్షిణ తెలంగాణ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు మంత్రివర్గంలో చోటు కల్పించబోతున్నట్లు సమాచారం. ఆమెకు పదవి ఇస్తే దక్షిణ తెలంగాణలోనూ పాగావేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కేంద్ర క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నాయి. వీరితో పాటు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ఎంపీలకు ఈ విస్తరణలో పెద్దపీట వేయనున్నారు.

## మెట్రో పీఠ ముడి..!

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు రూ.20,544 కోట్ల నుంచి రూ.22,102 కోట్లుగా లెక్కగట్టారు. దీని ఆధారంగానే ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.13,527 కోట్ల రుణం కోసం ఒప్పందం కుదిరింది. తెలంగాణ ప్రభుత్వం ఇందుకోసం ఏకంగా రూ.84.32 కోట్ల అప్‌ఫ్రంట్ ఫీజు కూడా చెల్లించింది. ఇంతటి సుదీర్ఘ అధికారిక కసరత్తు ముగిసి, లోన్ విడుదల కావాల్సిన తరుణంలో.. మళ్లీ ఇప్పుడు అసెట్ వాల్యుయేషన్ కోసం, లోన్ ఏజెన్సీల ఎంపిక కోసం కొత్త కన్సల్టెంట్‌ను నియమించారు. ఇప్పటికే కుదిరిన రుణాన్ని పక్కనబెట్టి, మళ్లీ మొదటి నుంచి ప్రక్రియను ప్రారంభించడం వల్ల ప్రాజెక్టు రీ-స్ట్రక్చరింగ్ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ తాత్సారానికి సామాన్య పౌరులే కాదు, రాష్ట్ర ఖజానా కూడా భారీ మూల్యం చెల్లించుకుంటోంది. టేకోవర్ ఆలస్యం అవుతున్న ప్రతి రోజూ, ఎల్‌అండ్‌టీ పాత అప్పులపై వడ్డీల రూపంలో దాదాపు రూ.2.5 కోట్ల అదనపు భారంరాష్ట్ర ప్రభుత్వంపై పడుతోంది. ఇప్పటికే ఈ పెండింగ్ భారం రూ.130 కోట్లు దాటినట్లు అంచనా. ఒకవైపు ఆర్‌బీఐ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇచ్చినప్పటికీ, ఐఆర్ఎఫ్‌సీ లోన్ విడుదలలో కేంద్రం షరతులు మార్చడం, రాజకీయ వివాదాలు రేగడం మెట్రోను మరింత డెడ్‌లాక్‌లోకి నెట్టాయి. ఇక ఫేజ్-1 టేకోవర్ సవ్యంగా సాగితేనే, దాదాపు రూ.40,000 కోట్ల వ్యయంతో కూడిన ఫేజ్-2 పట్టాలెక్కుతుంది. టేకోవర్ డెడ్‌లాక్ వీడకపోతే ఫేజ్-2కు కేంద్రం నుంచి అనుమతులు రావడం కూడా కష్టతరమవుతుంది. పాలకుల రాజకీయ ప్రాధాన్యతలు ఏవైనప్పటికీ, మెట్రో లాంటి ప్రజా రవాణా వ్యవస్థలో జాప్యం నగర వృద్ధిని దశాబ్దం వెనక్కి నెడుతుంది.

## హోర్ముజ్ వద్ద రుసుము లేదు!

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇరాన్‌కు ఆహార పదార్థాల అవసరం ఉందని, ఆయా పదార్థాలను అ మెరికా నుంచే కొనుగోలు చేసి, ఇరాన్‌కు ఇస్తామని చొప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌లో వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య మొదటి రౌండ్ చర్చలు ముగిసిన తర్వాత ఈ పరిణా మం చోటుచేసుకుంది. అయితే.. ట్రంప్ ప్రకటనపై ఇప్పటివరకు ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ఆర్థిక ప్రోత్సాహకాలు, హోర్ముజ్ నియంత్రణపై ఇరు దేశాలు భిన్నమైన ప్రకటనలు చేస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఏ రకంగా స్పందిస్తుందోనన్న ఆసక్తి ప్రపంచవ్యాప్తంగా నెలకొంది.

## ఉత్తరాదిన వర్షం

(మొదటి పేజీ తరువాయి)

బస్సులు, రైళ్లు, విమానాల రాకపోకల సమయాల్లో అంతరాయం ఏర్పడింది. అరుణాచల్‌లో ఐదుగురు గల్లంతు.. అరుణాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పూసా సమీపంలోని నీపో్క ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఐదుగురు గల్లంతయ్యారు. అధికారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోకి నీరు చేరుకోవడంతో ప్రజలు ఇళ్లు ఖాళీ చేశారు. 18 గృహాలు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల వ్యవసాయ భూములూ నీట మునిగాయి. దీంతో విత్తిన విత్తనాలు కొట్టుకుపోయాయి.

## తెలంగాణ హక్కులు తాకట్టు పెట్టే కుట్ర

### కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను వెంటనే విరమించాలి

### ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమాల ప్రయోజనాలు కాపాడాలి

### కొడంగల్ లిఫ్టుకు కర్ణాటక ఎన్ఓసీ వెనుక మతలబేంటి?

### కర్ణాటక ప్రభుత్వ అక్రమ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు

### తుంగభద్ర జలాలపై సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్: తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తుంగభద్ర నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా నీటిపారుదల ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బుధవారం లేఖ రాశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తోంది. మరోవైపు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో సీఎం వ్యవహరిస్తూ పాలమూరు రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కర్ణాటక నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) తెస్తున్నామనే సాకుతో తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి (2 టీఎంసీలు), చిక్కాలపర్వి (2.5 టీఎంసీలు), చిక్కాలమంచి (5 టీఎంసీలు) బ్రిడ్జ్--కమ్--బరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జూలై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏంటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

### ఆర్డీఎస్ నిర్వీర్యంపై ఆందోళన

'కేటాయించిన నీటి కంటే ఇప్పటికే ఎక్కువగా వినియోగిస్తున్న కర్ణాటక నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులు కూడా పూర్తయితే రాజోళిబండ డైవర్షన్ స్కీమ్ పూర్తిగా నిర్వీర్యమవుతుంది. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్‌కు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్ట ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీశారు. 16.94 టీఎంసీల కేటాయింపులో 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి' అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టులపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంతోపాటు సుప్రీంకోర్టును ఆశ్రయించాలన్నారు.

# 'సర్'..వెరీ సీరియస్!

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి గెలుస్తారో, ఓడతారో మీ ఇష్టం. కానీ 'సర్'లో పేదల ఓట్లు పోకుండా చూడాల్సిన బాధ్యత మీదే. పార్టీకి నష్టం కలిగితే చూస్తూ ఊరుకోం. మళ్లీ ఎమ్మెల్యే కావాలనుకున్నా, కొత్తగా ఎమ్మెల్యేలు కావాలనుకుంటున్నా ఎస్ఐఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిందే. మీరేం చేస్తున్నారనే దానికి సంబంధించిన అన్ని నివేదికలూ నా దగ్గర ఉన్నాయి. 10 రోజుల సమయమిస్తున్నా. మీ తీరు మార్చుకోండి. లేదంటే మీ స్థానంలో కొత్త వారు వస్తారు..' అని రేవంత్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జులతో బుధవారం ఉదయం టీపీసీసీ ఆధ్వర్యంలో జూమ్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో పాటు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలనుద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

### వాళ్లు మీటింగ్‌లు పెడుతున్నారు..

'ఎస్ఐఆర్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పోలింగ్ బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నేతలు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తూ, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాల్సిన ఎమ్మెల్యేలు ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారు? పార్టీకి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదు. ఓట్లు తీసేసే వాళ్లు విస్తృతంగా సమావేశాలు పెట్టుకుంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్న వాళ్లూ మీటింగ్‌ల మీద మీటింగ్‌లు పెడుతున్నారు. ఓట్లను కాపాడాల్సిన పార్టీగా మనం ఎందుకు సమావేశాలు నిర్వహించడం లేదు? అధికారంలో ఉన్న పార్టీగా అన్ని హంగులూ అందుబాటులో ఉన్నా ఎందుకు వినియోగించుకోవడం లేదు? కేడర్ కూడా లేని కొత్తగూడెంలో బీజేపీ సమావేశాలు పెట్టింది. కనీసం కాంగ్రెస్ పార్టీ అత్యంత బలంగా ఉండే సూర్యాపేట జిల్లాలో మనం అవగాహన సమావేశాలు పెట్టుకోలేకపోయాం.

### ప్రజలకు అవగాహన కల్పించండి

ఓట్లు పోయిన తర్వాత పేదలు చాలా ఇబ్బంది పడతారు. కేవలం ఓట్లు మాత్రమే పోవు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోతాయి. వెంటనే డీడీలు కట్టండి. 2002 ఓటరు లిస్టు, ఇప్పటి ఓటరు లిస్టు తెప్పించుకుని సరి చూసుకోండి. అర్హులైన వారి ఓట్లు పోవడానికి వీల్లేకుండా ప్రతి 10 పోలింగ్ బూత్‌లకు ఒక ఇన్‌చార్జిని నియమించండి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఓ సమన్వయకర్త ఉండాలి. ఈ నెల రోజులూ ఎస్ఐఆర్ కార్యక్రమం మీదనే పనిచేయాలి. మనకు గ్రామాల్లో సర్పంచ్‌లున్నారు. వారి సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎస్ఐఆర్ గురించి గ్రామాల్లో డప్పు చాటింపులు వేయించాలి..' అని రేవంత్ సూచించారు.

### హైదరాబాద్‌లో ఓకే

ఎస్ఐఆర్ కార్యక్రమంపై 33 జిల్లాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎన్ని సమావేశాలు నిర్వహించాయో ప్రతి జిల్లా వారీగా సీఎం చదివి విన్పించారు. 'హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు బాగా జరిగాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ లాంటి జిల్లాల్లో జరగడం లేదు. అన్ని జిల్లాల్లో పార్టీ కేడర్, నేతలతో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి యంత్రాంగానికి దిశానిర్దేశం చేయాలి. పోలింగ్ బూత్ వారీగా ఓట్లను సరిచూసుకోవాలి..' అని చెప్పారు. జిల్లాల వారీగా ఎస్ఐఆర్ కార్యక్రమంపై పార్టీ ఆదేశాలు అమలయ్యేలా ఇన్‌చార్జి మంత్రులు బాధ్యతలు తీసుకోవాలి. చొరవ తీసుకోకపోతే ఇన్‌చార్జి మంత్రులను కూడా మారుస్తాం..' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### అందరూ చురుగ్గా పాల్గొనాలి: మీనాక్షి

గురువారం నుంచి జరిగే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చురుగ్గా పాల్గొనాలని మీనాక్షి నటరాజన్ కోరారు. గ్రామీణ పేదలు, నిరక్షరాస్యులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టెంట్లు వేసుకుని ఓట్లను మ్యాపింగ్ చేయాలని సూచించారు. అర్హులైన వారు తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### అందుకే టీఎంసీ ఓడిపోయింది: మహేశ్‌గౌడ్

మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ దేశంలో చేస్తున్న రాజకీయాలను చూసిన తర్వాతైనా ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు 'సర్' విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశ్చిమబెంగాల్‌లో కేవలం ఓట్ల చోరీతోనే బీజేపీ గెలిచిందని చెప్పారు. అక్కడ టీఎంసీ అప్రమత్తంగా లేకపోవడంతోనే అధికారం కోల్పోయిందని అన్నారు.

# ఓటరు వివరాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. ఫారంపై సంబంధిత ఓటరు పేరు, ఎపిక్‌కార్డు సంఖ్య, చిరునామా, ఫొటో, తదితర పాక్షిక వివరాలు ముద్రించి ఉండనున్నాయి. మిగిలిన వివరాలతో రెండు ప్రతులను పూరించాక వాటిపై బీఎల్ఓ సంతకం చేసి ఒక ప్రతిని ఓటరుకే రశీదుగా ఇచ్చి మరో ప్రతిని తనతో పాటు తీసుకెళ్తారు. ఈ విధంగా ఓటర్లు వివరాలు భర్తీ చేసి తమ సంతకం/వేలి ముద్రతో జూలై 24 లోగా బీఎల్ఓలకు తిరిగి అప్పగిస్తేనే జూలై 31న ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు రానుంది.

### మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు..

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, ప్రతి ఒక్క ఓటరుకు పంపిణీ చేసేందుకు జత ఎన్యూమరేషన్ ఫారాలను ఇప్పటికే ముద్రించి బీఎల్ఓలకు సరఫరా చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఆంగ్లంలో, మిగిలిన జిల్లాల్లో తెలుగులో ప్రచురించిన ఎన్యూమరేషన్ ఫారాన్ని ఓటర్లకు పంపిణీ చేయనున్నారు. ఓటరు స్థానికంగా అందుబాటులో లేకపోతే అతడి ఎన్యూమరేషన్ ఫారాన్ని కుటుంబ పెద్ద భర్తీ చేసి సంతకం పెట్టి బీఎల్ఓకు ఇవ్వవచ్చు. పోలింగ్ కేంద్రాల వారీగా సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న ప్రచురిస్తారు. ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించడంలో విఫలమైన ఓటర్లను గైర్హాజరు/నివాసం మారడం/చనిపోయిన/డూప్లికేట్ ఓటర్లుగా పరిగణించి వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు. ఇలా తొలగించిన ఓటర్ల జాబితాలను సైతం పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించి స్థానిక గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాల (ఫామ్--7)తో పాటు కొత్తగా ఓటర్లుగా నమోదు (ఫామ్--6), వివరాల దిద్దుబాటు/చిరునామా మార్పు (ఫామ్--8) కోసం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ముసాయిదా జాబితాలో పేరు రాకపోయినా లేదా అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన/నిండనున్న యువత ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 మధ్యకాలంలో ఈ దరఖాస్తులు, అభ్యంతరాలను పరిష్కరించడంతో పాటు మ్యాపింగ్ సరిపోలని అనుమానిత ఓటర్లకు ఈఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్)లు నోటీసులు జారీ చేసి నిర్దిష్ట తేదీలో విచారణకు పిలుస్తారు.

### 11 పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి

రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇప్పటివరకు 2.38 కోట్ల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తికాగా, మ్యాపింగ్ జరిగిన ఓటర్లలో 89.98 లక్షల మంది ఓటర్ల వివరాల్లో తేడాలున్నట్టు గుర్తించారు. వీరందరూ విచారణకు హాజరై ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని సమర్పించి తమ పుట్టిన తేదీ/నివాస ధ్రువీకరణ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ జాబితాలో 12వ ధ్రువీకరణ పత్రంగా ఆధార్‌ను ఈసీ చేర్చినా, పుట్టిన తేదీ/నివాస ధ్రువీకరణ కోసం పరిగణనలోకి తీసుకోరు. కేవలం గుర్తింపునకు ధ్రువీకరణగానే ఆధార్‌ను స్వీకరించనున్నారు. ఈసీ నిర్దేశించిన పత్రాల్లో ఏ ఒక్క పత్రం లేని ఓటర్లు వారికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఇతర ధ్రువీకరణ పత్రాలను సైతం సమర్పించవచ్చు. అయితే వాటి స్వీకరణ పూర్తిగా ఈఆర్వోల విచక్షణాధికారాలపై ఆధారపడి ఉంటుంది. అభ్యంతరాలు/దరఖాస్తుల పరిష్కరణ, ఈఆర్వోల విచారణలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.

### బీఎల్ఓకు ఫోన్ కూడా చేయొచ్చు

ఎన్యూమరేషన్ ఫారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ( https://voters.eci.gov.in ) ద్వారా కూడా సమర్పించవచ్చు. అయితే ఆధార్ ఆథెంటికేషన్ సదుపాయం కలిగిన ఓటర్లు మాత్రమే ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరు. ఇక బీఎల్ఓ ఎన్యూమరేషన్ ఫారాన్ని పంపిణీ చేయకుంటే సీఈఓ వెబ్‌సైట్ ( https://ceotelangana.nic.in ) నుంచి తమ ప్రాంత బీఎల్ఓ ఫోన్ నంబర్‌ను తీసుకుని నేరుగా ఫోన్ చేయవచ్చు. ఈసీ వెబ్‌సైట్‌లోని 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ' సదుపాయాన్ని సైతం వినియోగించుకోవచ్చు. విదేశాల్లోని భారత పౌరులు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చు.

# కాంగ్రెస్ కాటికే?

- రాష్ట్రంలో బూతులు, ఎగవేతలు, కూల్చివేతలే
- ఇక ఆ పార్టీ మాటలు వింటే గోసే
- రైతుబంధు లేదు.. రాహుల్ బంధే!
- ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం అభివృద్ధి శూన్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కాదు.. మట్టి దోపిడీ మంత్రి
- రెవెన్యూ మంత్రి సంపద అమాంతం ఎలా పెరిగింది?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం/సత్తుపల్లి, జూన్ 24 : రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిన కాంగ్రెస్ పార్టీని కాటికి పంపించాలని, దానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో బూతులు, ఎగవేతలు, కూల్చివేతలే తప్ప ఏమీ జరగలేదన్నారు. ఆ పార్టీ మాటలు వింటే గోస తప్పదన్నారు. రైతుబంధు లేదని, రాహుల్ బంధే నడుస్తోం దని ఆరోపించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నలుమూలల ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ దుర్మార్గ పాలన పోవాలి.. కేసీఆర్ పాలన రావాలి అని ప్రజలు కోరు తున్నారని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలు విని మోసపోతే గోస తప్పదని ఆనాడే కేసీఆర్ చెప్పారని, ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. రెండున్నరేళ్ల అసమర్థ కాంగ్రెస్ పాలనలో ఎవరికి నష్టం జరిగిందో ఆలోచించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 72 సార్లు ఢిల్లీకి పోయి పైసా తెచ్చింది లేదని విమర్శించారు. గతంలో ఖమ్మం జిల్లాలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ పేరిట కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఆరోపించారు. గోదావరిలోని ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి ఖమ్మం జిల్లా రూపురేఖలు మార్చాలని ఆనాడు కేసీఆర్ సంక ల్పించారని గుర్తు చేశారు. పదివేల కోట్ల తో సీతారామ ప్రాజెక్టు చేపట్టి 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్ర మం చేపట్టారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మొట్టమొదటి ఫలితం అందుకునే నియోజకవర్గం సత్తుపల్లి అని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 8వేల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ ప్రభుత్వమే ఖర్చుచేసిందని, కాంగ్రెస్ చేసింది బోడిసున్నా అని ఆరోపించా రు. జిల్లాలో కాంగ్రెస్‌ను గెలిపించినా రెండున్నరేళ్లలో ఏం పట్టించుకోలేదని, మళ్లీ కేసీఆర్ అధికారం లోకి రాగానే సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసి రైతులకు నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీఇచ్చారు. ముఖ్య శాఖలన్నీ ఖమ్మంలోని ముగ్గురు మంత్రు ల చేతిలోనే ఉన్నా జిల్లాకు ఒరిగింది శూన్యమని కేటీఆర్ విమర్శించారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీని చివరికి 20 వేల కోట్లకు తెచ్చారని ఆరోపించారు. గత రెండున్నరేళ్లలో మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని పేర్కొన్నారు.

# తుంగభద్ర వాటా రాబట్టుకుందాం

- నికర జలాల వాటా రాబట్టుకోవడానికి కర్ణాటక, ఏపీ సహకారం అవసరం
- సమన్వయానికి కేంద్రం జోక్యం చేసుకోవాలి
- ఆర్డీఎస్ ఆనకట్టలో పూడిక తొలగింపుకు కర్ణాటక సహకారం కోరాలి
- తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్‌పై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్డీఎస్ ఆధునీకరణపై నేడు కేంద్ర జలశక్తి శాఖ మంత్రితో భేటీ

హైదరాబాద్: తుంగభద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నికర జలాల వాటాను సంపూర్ణంగా రాబట్టుకునే విషయంలో కర్ణాటక, ఏపీ రాష్ట్రాలతో సమన్వయ సాధనకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర జలాశయం నుంచి నది ప్రవాహ మార్గంలో రాష్ట్రానికి హక్కుగా 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, కొన్నేళ్లుగా ఐదారు టీఎంసీలకు మించి రావడం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాజోళిబండ మళ్లింపు పథకం (ఆర్డీఎస్) ఆనకట్ట కింద జోగులాంబ గద్వాల జిల్లాలోని 75 గ్రామాల్లో 83,987 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉంది. తుంగభద్ర బోర్డు నిర్వహణలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల భాగస్వామ్యం ఉన్నందున కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో నీటి వాటాల సమర్థ వినియోగానికి బోర్డును పటిష్టపరచాలని సూచించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి బుధవారం సాయంత్రం జలసౌధలో తుంగభద్ర



ఆనకట్ట, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర జల వివాదాలపై సమీక్ష నిర్వహించారు. కర్ణాటకలోని తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన నూతన క్రస్ట్ గేట్లను గురువారం ప్రారంభించనుండగా, ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ, ఏపీ సీఎంలు డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా వారి దృష్టికి ఆర్డీఎస్ ఆనకట్ట సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ ఈ సమీక్షను నిర్వహించారు. ఆర్డీఎస్ ఆనకట్ట ప్రమాదకరంగా మారిందని, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన పనులను అత్యవసరంగా గుర్తించాలని సీఎం సూచించారు. ఆర్డీఎస్ కాల్వ ఆధునికీకరణకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.59 కోట్లు కర్ణాటకకు డిపాజిట్ చేసిందని, పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యాకేజీ 1, 2 పనులు ఇప్పటికీ చేపట్టలేదని, ప్యాకేజీ 3, 4 పనులు మాత్రం పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిలిచిపోయిన 1, 2 ప్యాకేజీల పనులు వెంటనే చేపట్టాలని గురువారం కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో కర్ణాటక, ఏపీ, తెలంగాణ సీఎంలతో జరిగే సమావేశంలో ప్రస్తావించాలని నిర్ణయించారు.

### ఆర్డీఎస్ ఆనకట్టలో పూడిక తొలగించాలి

ఆర్డీఎస్ ఆనకట్టలో తెలంగాణ భూభాగం వైపు పూడిక నిండిపోవడంతో ఆశించిన విధంగా నీటి మళ్లింపు సామర్థ్యం కావడం లేదని ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 2004లో నిపుణుల కమిటీ పూడిక తొలిగించాలని సూచించగా, ఆ కమిటీ సిఫారసులు ఇప్పటికీ అమలు కాలేదని చర్చ జరిగింది. వెంటనే పూడిక తీసేందుకు చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారు. పూడిక పేరుకున్న భూభాగం కర్ణాటకులో ఉండటంతో ఆ రాష్ట్ర సహకారం కోరాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, 2004లో నిపుణుల కమిటీ ఇచ్చిన సూచనల అమలుకు కేంద్రానికి వినతి పత్రం అందించాలని సీఎం సూచించారు. అప్పటి నివేదికకు ఇప్పుడున్న వాస్తవ పరిస్థితిని విశ్లేషించుకోవాలని సూచించారు. వెంటనే పూర్తి వివరాలతో నివేదికను తయారు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. తుంగభద్ర ఎత్తిపోతల పథకం ద్వారా సాధ్యమైనంత నీటిని వినియోగించుకునే ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని అధికారులను నిర్దేశించారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల ద్వారా నీటి తరలింపులో కీలకమైన మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని, వీలైనంత వేగంగా పనులను చేపట్టాలని అదేశించారు. సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

- పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లిల్.
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూన్ 24**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్‌బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 24**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి

**చెన్నారావుపేట, జూన్ 24, ప్రజా తీర్పు ప్రతినిధి**

గ్రామాల్లో ఏళ్లుగా సొంతంటిని కట్టుకోవాలనే కలను సామాన్య ప్రజలకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. గృహప్రవేశ సమయంలో లబ్ధిదారుల కళ్ళలో కనిపించిన ఆనందం, భావోద్వేగం చూస్తుంటే, ఇంటి నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం వహించిందో స్పష్టమవుతుందని ఆయన తీవ్రంగా పాల్గొన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల పరిధిలోని జల్లి గ్రామంలో భూక్య సంతోష్ సంధ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ కుర్ర వెంకటేశ్వర్లు, మెండే భద్రయ్య, బోడ కిషన్, జక్క రవి, బాదావత్ రాజు, జరుపుల బిక్షం, మెండే విజేందర్, వల్లజి మహేందర్, కొర్ర శివ భూక్యా రాజేందర్, పులి వీరస్వామి పాల్గొన్నారు.



## హలో ఉపసర్పంచ్.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### నర్సపేట ఉప సర్పంచ్ మండల అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్

**నర్సంపేట జూన్ 24, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఈనెల 25 హైదరాబాదులోని ధర్నా చౌక్, ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించనున్న హలో ఉప సర్పంచ్ - చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట మండలం ఉప సర్పంచుల పోరం అధ్యక్షుడు అలవాల శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్, జిల్లా ఉప సర్పంచ్ ల అధ్యక్షుడు దండ నరేష్ సూచనల మేరకు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉప సర్పంచ్ ల సమస్యలు , అభ్యర్థనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ ల చెక్ పవర్ కు సంబంధించి స్పష్టత ఇవ్వాలని, అలాగే ఉప సర్పంచ్ ల కు నెలకు 5000 రూ, వార్డు సభ్యులకు రూ 3000 గౌరవ వేతనం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూస బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి పలకొండ సూరయ్య, మంగ్య, శ్రీనివాస్, రాజన్న, జన్ను రమేష్, నరసయ్య, రవి, మానస, అఫ్జల్ ఎండి, సునీత తదితరులు పాల్గొన్నారు.



## మంకీ రెస్క్యూ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 24(ప్రజాతీర్పు ):**

సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ గ్రామంలోని గండిరామన్న హరితవనంలో గల మంకీ రెస్క్యూ సెంటర్ ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోతుల పట్టివేతకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పట్టుకున్న కోతులు, పునరావాసం, అందుబాటులో ఉన్న మంకీ క్యాచర్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జయంతి, గంగావతరణ దినోత్సవ వేడుకలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 24.**



గాయత్రి జ్ఞాన మందిరం జగిత్యాల లో బుధవారం గాయత్రి జయంతి మరియు భగీరథుడు గంగను దివి నుండి భువికి తెచ్చిన రోజు సందర్భంగా గాయత్రి జ్ఞాన మందిర్ లో వరుణ దేవునికి వానలు కురవాలని గాయత్రి హోమం వరుణ దేవునికి ప్రత్యేక ఆహుతులు ఇవ్వడం జరిగినది. గురూజీ కాసం అశోక్ గుప్త, కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో భక్తులకు వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, పోచమల్ల సంపత్, మంచి గంగారం పోరండ్ల గడ్డమీది గంగాధర్ కనపర్తి నాగభూషణం, గాడి పెల్లి నాగేశ్వరరావు, మండలూజు భాస్కర్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి ఇలంబర్తికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 24(ప్రజాతీర్పు ):**



"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" సమీక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ప్రత్యేక అధికారి ఇలంబర్తికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలను పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు

**నర్సంపేట్, జూన్ 24, ప్రజా తీర్పు ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు సాధారణ, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల వద్ద నుండి రకరకాల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేస్తున్నాయనిఈరోజు నర్సంపేట లోని ఎస్సార్ కళాశాలలో ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది మాలోత్ సంతోష్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐక్య విద్యార్థి సంఘాల కన్వీనర్ మొగిలిచర్ల సందీప్ మాట్లాడుతూ స్కూల్స్ అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఐటీడీ పరిధిలో ఉన్న హాస్టల్ గిరిజన పిల్లలకు నాణ్యత మైన భోజనం అందించాలని కొన్ని హాస్టల్లో కొంతమంది వార్డెన్లు మిను చాటునుపాటించకుండా నాణ్యతమైన భోజనాలు పెట్టకుండా ఉన్నారు అని మండిపడ్డారు . విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం జిల్లాలోని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని చెప్పారు. పాఠ్యపుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తూ.. వేలాది రూపాయలను అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ 25% ఉచిత విద్య అందించాలని ప్రవేట్ పాఠశాల మెనూ బోర్డులో అధిక ఫీజులు ాఖ+ నుండి పదో తరగతి దాకా అధిక ఫీజులు బోర్డు పెట్టాలని మరియు ప్రైవేట్ పాఠశాల ాఖ+ నుంచి 5వ తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు వసూలు చేస్తున్నారని చెప్పారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి పుస్తకాల కోసం రూ.6వేల నుంచి రూ.8500 వరకు, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రవి.ధారావత్ సుభాష్. రమ్య కృష్ణవేణి విద్యార్థి నాయకులు రాజు వెంకటేష్ రమేష్ సిద్దు నరేష్ పార్థసార నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 24**

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుప్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ.డి.ఎస్.ఎల్.ఆర్. శ్రీనివాస్, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని, వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

## ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 24(ప్రజాతీర్పు ):**



ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి అన్నారు."ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా 99 రోజుల ప్రణాళికలో శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఫోటో గ్యాలరీని కలెక్టర్, అధికారులతో కలిసి తిలకించారు. శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, అన్ని శాఖలు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాఖల వారీగా సంబంధిత పథకాలు, సంక్షేమ ఫలాలు అన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. స్పష్టమైన ప్రణాళికతో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు వెల్లడించిన నివేదికలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రజల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" విజయవంతం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రామ, వార్డు సభలు, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, అరైవ్ అలైవ్ కార్యక్రమం, రైతు, మహిళా శిశు సంక్షేమ, విద్యా ఆరోగ్య, సంస్కృతిక, పర్యావరణ వారోత్సవాల పేరిట విస్తృత కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి అధికారులంతా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించినట్లు వివరించారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న అంశాలను పరిష్కరించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంటల దిగుబడి అధికంగా వచ్చిందని, అధికారుల సమన్వయంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని పంటలను కొనుగోలు చేశామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం నిల్వ ఉంచేందుకు అవసరమైన గోదాములను నిర్మిస్తామని చెప్పారు. రెవెన్యూ కు సంబంధించిన అంశాలన్నీ తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# బోడుప్పల్ లో దోమలపై మున్సిపాలిటీ యుద్ధం - కొత్త ఫాగింగ్ వాహనాల ప్రారంభం

- వర్షాకాలానికి ముందస్తు జాగ్రత్తలు, ప్రజారోగ్యంపై దృష్టి, కొత్త ఫాగింగ్ వాహనాల వినియోగం.
- దోమల నివారణకు బలమైన చర్యలు, 3 ఫాగింగ్ వాహనాలు సిద్ధం.

**బోడుప్పల్, జూన్ 24: ( ప్రజాతీర్పు)**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో దోమల నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు కీలక అడుగు వేశారు. ఈ మేరకు మూడు వాహనాలపై అమర్చిన ఫాగింగ్ యంత్రాలను (వెహికల్ మౌంటెడ్ ఫాగ్గింగ్ మెషిన్స్) అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా కాలనీలు, నివాస ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాలలో విస్తృతంగా ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల పెరుగుదలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ రావు, ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాహ్నవి శశాంక్, ఎస్‌డబ్ల్యూఎం అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ లో ఎఫ్ టి పి న్యూస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రముఖులు.

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, తుంగతుర్తి రవి.





**మేడిపల్లి,జూన్ 24: ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పదవ డివిజన్ పిర్జాదిగూడ శ్రీరామ్ నగర్ లో ఎఫ్‌టిపి న్యూస్ కార్యాలయాన్ని ఘనంగా ప్రముఖులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ అజయ్ యాదవ్, తుంగతుర్తి రవి హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో న్యూస్ సంస్థలు ముందుండాలని అన్నారు. నిజాయితీతో, నిష్పక్షపాతంగా వార్తలను అందించడం మీడియా బాధ్యత అని పేర్కొన్నారు. ఎఫ్‌టిపి న్యూస్ భవిష్యత్తులో ప్రజలకు విశ్వసనీయమైన సమాచారం అందిస్తూ, సామాజిక సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. యువతకు మీడియా రంగంలో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, నైతిక విలువలతో జర్నలిజాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జర్నలిస్టులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.



# ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పనులపై చర్చ

**ఖానాపూర్,జూన్ 24(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ అధ్యక్షతన జూన్ నెల సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోతులను పట్టుకొని నిర్మల్ అటవీ శాఖ పునరావాస కేంద్రానికి తరలించడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేపట్టడం, ఎన్టీఆర్ చౌరస్తా నుంచి అంగడి బజార్ వరకు రోడ్డుపై ఉన్న గుంతలను తాత్కాలికంగా మరమ్మతు చేయడం, వార్డుల్లో ఇంకుడు గుంతల నిర్మాణం, పాత మురికి కాలువల మరమ్మతులు, గోదావరి నది తీరంలో మహిళలు, వృద్ధులు, ప్రజల కోసం శాశ్వత వాటర్ షవర్లు, ప్లాట్‌ఫారంల నిర్మాణం, నూతన విద్యుత్ దీపాలు మరియు అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్, కౌన్సిలర్లు గౌర్రె తిరుమల గంగాధర్, తాళ్లపల్లి రాజగంగన్న, సాజియా బేగం జమాల్, గుమ్ముల ఆనంద్ కుమార్, మేష పోసాని, నిమ్మల రామేష్, బొప్పరపు సత్యవతి, బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్, చిన్నం సత్యనారాయణ, తొడసం ఇందిరా, మున్సిపల్ మేనేజర్ సురేందర్‌తో పాటు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన నాయకులు

**(జంగ మహేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి) ధర్మారం,జూన్ 24**

ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి తల్లి ఇటీవల పరమపదించగా వారి కుటుంబాన్ని తోటి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం కొంగ భూమయ్య ఆవుల శ్రీనివాస్ అల్వాల రాజేశం జనగామ తిరుపతి కోల శ్రీనివాస్ ఎలాగందుల అశోక్ లు కలిసి పరామర్శించారు.

# కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు

- పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం
- కుబీర్ మండల కేంద్రంలోని గోనేలు లక్ష్మి రాహుల్ గారి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే గాడ్డిగారి విఠల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 24**



ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవాలు జరుగుతున్నవి ఇది ఎంతో ఆనందించగలిగే విషయం, పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్న మన ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లు ముధోల్ నియోజకవర్గంకు మంజూరు చేసి ఇచ్చినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి,గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ముధోల్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తేలిపిన మాజీ శాసనసభ్యులు గాడ్డిగారి విఠల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందురు సాయినాథ్,భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఏఎంసి చైర్మన్ కుబీర్ గోనెలు కళ్యాణ్, భైంసా ఏఎంసి వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, ఏఎంసి కుబీర్ వైస్ చైర్మన్ హైమద్,మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహన్,హల్ద సర్పంచ్ రజిత దేవేందర్, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దొంతుల రాములు,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, మాజీ ఎంపీటీసీ నాగలింగం,సీనియర్ నాయకులు నరడి మల్లేష్ యాదవ్,సతం రవి,మిలింద్ దొడర్నా సర్పంచ్ వందన బిక్కు ఏఎంసి డైరెక్టర్ అరుణ్,మరియు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# SBI కొలువు సాధించిన గొల్లపెల్లి యువకుడు

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) జూన్ 24**



జగిత్యాల, జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన ఓరగంటి కొమురయ్య – లక్ష్మి దంపతుల కుమారుడు ఓరగంటి కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జూనియర్ అసోసియేట్ గా ఎంపికై సత్తా చాటారు. కఠోర శ్రమ, పట్టుదలతో ప్రిపేర్ అయిన ఓరగంటి కుమార్, లక్షల మంది పోటీపడే ఎస్బిఐ క్లర్క్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన తుది ఫలితాల్లో ఆయన ఎంపికయ్యారు. "గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన నాకు ఇది గొప్ప అవకాశం. నాన్న కొమురయ్య, అమ్మ లక్ష్మి గారి ఆశీర్వాదం, ప్రోత్సాహంతో ఈ విజయం సాధించాను. యువత కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాలనుకున్నాను" అని ఓరగంటి కుమార్ తెలిపారు. త్వరలో హైదరాబాద్ రీజియన్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఓరగంటి కుమార్ విజయం పట్ల తల్లిదండ్రులు, గొల్లపెల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

## బ్యాట్స్,క్రీడా దుస్తుల అందజేత, ఎంట్రెన్స్ పుస్తకాలు పంపిణీ

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) 24**

గార్ల యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సేవా భావాన్ని అలవర్చుకొని, చదువుతోపాటు తర్ఫీదు ద్వారా క్రీడలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శంషాబాద్ ఎయిర్పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మోటివేషనల్ స్పీకర్, గంగావత్ వెంకన్న హితవు పలికారు. బుధవారం మండల పరిధి చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గుగులోత్ భద్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఢిల్లీ ఎయిర్పోర్టుకు స్థానచలనంపై విధులు నిర్వహించేందుకు వెళ్ళనున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని యువత జీవితానికి ఎరువు లాంటి చదువుతో పాటుగా నిరంతర క్రీడల ప్రాక్టీస్ తో తర్ఫీదు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. "కేవలం పుస్తకాలు చదివి వదిలేస్తే ప్రయోజనం ఏముంది? చెద పురుగులు సైతం పుస్తకాలను నమిలి మింగేస్తాయి అంతమాత్రాన జ్ఞానం వచ్చేసినట్టా" అన్న బాబా సాహెబ్ అంబేద్కర్ మాటలను గుర్తు చేశారు. సమాజ హితం కోరే సాహిత్య పుస్తకాలు జీవితంలో భాగం కావాలన్నారు. ఎండ, చలి, వాన అన్ని కాలాల్లోనూ నిరంతరం యువత కొంత సమయం క్రీడలకు కేటాయించి ప్రాక్టీస్ చేయాలన్నారు. యువత మాటక ద్రవ్యాలకు దూరంగా ఉండి, దేశభక్తిని కలిగియుండి, సేవా భావాలను అలవర్చుకొని తమ వంతుగా సమాజానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. తదుపరి అధ్యక్షత వహించిన సర్పంచ్ భద్రు నాయక్ మాట్లాడుతూ జన్మనిచ్చిన భూమిని, కన్నతల్లిని ఉన్న ఊరును మరిచిపోకుండా గంగావత్ ఎంకన్న ఆదర్శంగా నిలిచారన్నారు, బాల్య దశ నుంచి విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంచేందుకు చిన్న కిష్టాపురం మండల పరిషత్ పాఠశాలలో లైబ్రరీ కొనసాగించేందుకు పుస్తకాలను కేటాయించారని, తెలంగాణ రాష్ట్రం నుంచి చత్తీస్గడ్ రాష్ట్రం వరకు పరీక్షా సమయాలలో సుమారు ఇప్పటివరకు 107 పాఠశాలల్లో ప్రేరణ తరగతులను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపుతూ, ఉచితంగా ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేయడం, తన బేసిక్ పే లో 10 శాతం డబ్బులను నిరుపేద విద్యార్థులకు లాప్ టాప్, ఆర్థిక సహాయం, పుస్తకాల, క్రీడా సాధనాలు, దుస్తుల, తదితర వివిధ రూపాలలో సరఫరా చేయటం సంతోషకరమన్నారు . తదుపరి అక్షయ, నిరోష( తల్లి రాజమ్మ) విద్యార్థులకు ఎంట్రెన్స్ పుస్తకాలను అందజేశారు, 2 బాట్స్ 15 జతల క్రీడా దుస్తులు క్రీడాకారులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. తదుపరి మీడియా సమావేశంలో పాల్గొని అడిగిన ప్రశ్నలకు పారదర్శకంగా జవాబిస్తూ చివరకు ప్రజాహితమై జీవితానికి పరమార్థమన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యగారు మల్లేష్ కందునూరి ఈశ్వర్ లింగం,లక్ష్మీనారాయణ మాలోత్ సురేష్ నాయక్, మాలోత్ రామారావు బోడ రమేష్ మాలోత్ పద్మ, హెచ్‌ఎం ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# 87/2 సర్వే నంబర్‌లో 1,184 గజాల ఆక్రమణ గుర్తింపు హైడ్రాకు తహసీల్దార్ లేఖ

## త్వరలో కూల్చివేతలపై ఉత్కంఠ

**(వినోద్, ప్రజా తీర్పు, కిసర, మేడ్చల్ జిల్లా) జూన్ 24**





మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం సర్వే నంబర్ 87/2లో ఉన్న 6.04 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిపై అక్రమ నిర్మాణాలు జరిగినట్లు అధికారికంగా వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై కీసర తహసీల్దార్ నేరుగా హైడ్రా కమిషనర్‌కు లేఖ రాయడంతో ఆక్రమణదారుల్లో కలకలం రేగింది. అధికారిక రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 87 మొత్తం 12.08 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, అందులో 6.04 ఎకరాలు సీలింగ్ ఖాతా కింద ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నట్లు తహసీల్దార్ యాదగిరి రెడ్డి నివేదికలో స్పష్టం చేశారు. గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు మండల గిర్దావర్, మండల సర్వేయర్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించగా, ప్రభుత్వ సీలింగ్ భూమిలో ప్రీకాస్ట్ గోడలు, నిర్మాణ పనులు జరుగుతున్నట్లు గుర్తించారు. మొత్తం 1,184 చదరపు గజాల విస్తీర్ణంలో ఐదుగురు వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సమకూర్చాలని కోరుతూ హైడ్రా కమిషనర్‌కు కీసర తహసీల్దార్ అధికారికంగా లేఖ పంపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా హైడ్రా అధికారులు ఇప్పటికే స్థలాన్ని పరిశీలించినట్లు సమాచారం. దర్యాప్తులో నిర్మాణాలు అక్రమమన అయింట్లు తెలిందని ఎప్పుడైనా కూల్చివేత చర్యలు చేపట్టే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఈ భూమిని భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉన్నందున, ఆక్రమణలు తొలగించిన అనంతరం శాశ్వత హద్దులు ఏర్పాటు చేసి కంచె నిర్మించాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులు చెబుతుండగా, మరోవైపు సీలింగ్ భూమిలో ఇంత పెద్ద ఎత్తున నిర్మాణాలు ఎలా జరిగాయనే ప్రశ్న స్థానికంగా చర్చనీయాంశమైంది. సంబంధిత శాఖల పర్యవేక్షణలో లోపాలున్నాయా? లేక కావాలనే నిర్లక్ష్యం జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు





- ప్రజల రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం కృషి చేస్తుంది.
- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట.
- కె.నరసింహ ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి )జూన్24**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ నలో భాగంగా స్థానిక పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్ చౌరస్తా అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థను, ముఖ్యమైన 9 కూడళ్లలో 20 ఆటోమేటిక్ సీసీటీవీ కెమెరా లను ఏర్పాటు చేయడం జరిగినది. వీటిని ఈరోజు ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్ గారు, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు హాజరై మున్సిపల్ చైర్మెన్ నివేదిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్ గారులి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ, సూర్యాపేట మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ఖమ్మం చౌరస్తా, బస్టాండ్ చౌరస్తా కూడళ్ల వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన సరికొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు సిసి కెమెరాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు అన్నారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత శాస్త్రీయంగా నూతన సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్లను గుర్తించే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. దీని ద్వారా వాహనాల కదలికలపై నిరంతర నిఘా ఉంటుంది అన్నారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఇతర ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహనదారులను ఈ కెమెరాల ద్వారా సులభంగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ రెండు కూడళ్లలో రికార్డ్ అయ్యే ఫోటోలు, వీడియోలు నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి ప్రత్యేక బృందాలు ప్రయవెక్షణలో ఉన్నాయి. శాస్త్రీయ పద్ధతిలో సిగ్నల్స్ సమయాన్ని కేటాయించడం వల్ల వాహనదారులకు ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు తొలగి సుఖవంతమైన మరియు సురక్షితమైన ప్రయాణ వీలు కలుగుతుంది అన్నారు. సూర్యాపేట పట్టణాన్ని సాంకేతికంగా మరింత అభివృద్ధి చేస్తూ, ప్రజల రక్షణే ధ్యేయంగా ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన జిల్లా పోలీసులు, మున్సిపల్ అధికారులకు, జిల్లా ఎస్పీ గారి పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. వాహనదారులు ఈ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారులి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల రద్దీ, ప్రజల, వాహనదారుల అవసరాల దృశ్య ప్రజా భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో సరికొత్త ట్రాఫిక్ సిగ్నల్స్, మరియు సీసీటీవీ కెమెరాల వ్యవస్థను ఈరోజు ప్రారంభించాము. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ వ్యవస్థను ప్రారంభించడానికి సమన్వయంగా పని చేసిన మున్సిపల్ అధికారులకు, పోలీసు సిబ్బందికి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ప్రజా రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పని చేస్తుంది దీనిలో భంగానే జిల్లా కేంద్రంలో వాహనదారులకు, సామాన్య ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు మొదటి విడతగా బస్టాండ్ జంక్షన్, ఖమ్మం క్రాస్ రోడ్డు జంక్షన్‌లలో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ గా చర్యలు తీసుకునే 20 సీసీటీవీ కెమెరాలు ముఖ్యమైన 9 కూడళ్లలో ఏర్పాటు చేశాము. ఈ కెమెరాల ఏర్పాటులో స్థానిక పండ్ల వ్యాపారులు తమ సామాజిక బాధ్యత (జూ=) కింద ఆర్థిక సహాయం అందించారు అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, రాంగ్ రూట్ లో రావడం, మితిమీరిన వేగంతో నడపడం (రాష్ డ్రైవింగ్) వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను ఆపకుండానే వారి నెంబర్ ప్లేట్ ఆధారంగా నేరుగా ఫైన్ (ఇ-చలానా) విధించబడుతుంది అన్నారు. ఈ సీసీటీవీ కెమెరాల నిఘా కేవలం ట్రాఫిక్ కోసమే కాకుండా, పట్టణంలో దొంగతనాలు, రౌడీషీటర్ల కదలికలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి నిరంతర పర్యవేక్షణ చేస్తాయి తద్వారా నేరాలను అరికట్టవచ్చు అన్నారు. పట్టణ, గ్రామీణ జనాభా మిశ్రమంగా ఉన్నందున ట్రాఫిక్ అవగాహన పెంచడానికి ప్రతి రోజూ ప్రతి షిఫ్ట్ లో 8 మంది సిబ్బందిని విధుల్లో ఉంచుతున్నారు. ఇక్కడ డెడికేటెడ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉంది మరియు పర్యవేక్షణ కోసం ఒక ఎస్సై స్థాయి అధికారి నిరంతరం అందుబాటులో ఉంటారు అన్నారు. సాంకేతిక సమస్యల వల్ల ఎప్పుడైనా సిగ్నల్స్ లేదా కెమెరాలు ఆగిపోతే, వెంటనే పునరుద్ధరించేలా ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి మరికొన్ని కూడళ్లలో కూడా ఈ వ్యవస్థను విస్తరిస్తామని తెలిపారు.



## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై మాజీ చైర్మన్ రాజుర సత్యం విమర్శలు

**ఖానాపూర్,జూన్ 24(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్, 11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం మాట్లాడుతూ మున్సిపల్ నిధుల వినియోగం, డీజిల్ సరఫరా, చైర్మన్ వాహన అద్దె భత్యం, పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ వాహనాల డీజిల్ సరఫరా విషయంలో అవ్యవస్థలు చోటుచేసుకున్నాయని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు.అలాగే చైర్మన్ వాహన అద్దె కోసం ప్రతిపాదించిన నెలవారీ వ్యయంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తూ, చిన్న మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.పట్టణ రహదారుల మరమ్మతుల కోసం మున్సిపల్ నిధుల నుంచి నిధులు కేటాయించాలని తాము సూచించినప్పటికీ ఆ ప్రతిపాదనకు ఆమోదం లభించలేదని రాజుర సత్యం తెలిపారు. ప్రజా ప్రయోజనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొర్రె తిరుమల గంగాధర్, సాజియా బేగం జమాల్, మేష పోసాని, నిమ్మల రమేష్ కూడా పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి

### తాడబోయిన ప్రభాకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 24**

బయ్యారం స్థానికమండల పరిధి గౌరారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరి ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడబోయిన ప్రభాకర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.15 వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు తాడబోయిన ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ ఉపసర్పంచ్ ముక్తి పుల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులుభూక్యా రమేష్ ,ముంత నరేష్,ఆలేటి మహేష్,భుక్య మోహన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి ఉపేందర్ , బాధవత్ మామోజీ,బోడ సుమన్, చల్ల మల్లయ్య మరియు గ్రామ పెద్దలు శ్రీపతి బిక్షం,సింగరబోయిన శ్రీను మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన బ్రేకర్‌తో కోరుట్లలో విద్యుత్ అంతరాయాలకు చెక్

**కోరుట్ల జూన్ 24 (ప్రజాతీర్పు )**

కోరుట్ల--కల్లూరు రోడ్డులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బ్రేకర్ ఏర్పాటుతో భీమునిదుబ్బ, మాదాపూర్ రోడ్డు, డి-పార్టీ కెనాల్, వెంకట్ సాయి నగర్, పాలిటెక్నిక్ కళాశాల పరిసర ప్రాంతాలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందే అవకాశం ఏర్పడింది.సబ్‌స్టేషన్‌లోని టౌన్-5 ఫీడర్ ద్వారా పై ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. అయితే సబ్‌స్టేషన్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు దూరం ఎక్కువగా ఉండటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను అధిగమించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన బ్రేకర్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.కోరుట్ల ప్రాంత విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచేందుకు సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్, డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పనులను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్, డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు రఘుపతి, భూమేశ్వర్, కోరుట్ల టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్యామ్, టౌన్ సబ్ ఇంజనీర్లు శశిధర్, ప్రశాంత్ సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ జ్యోతి తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు మృతి

**(చింతలపల్లి వేణు రెడ్డి ప్రజా తీర్పు బోయిన్పల్లి మండల) జూన్ 24**



బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక గ్రామానికి చెందిన రాకం నరేష్ (32) అనే వ్యక్తి తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు లారీ వ్యాపారం నిర్వహిస్తూ వ్యాపార నష్టాల కారణంగా అప్పుల పాలైనట్లు, అప్పుల బాధను తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై, తన ఇంటి బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి రాకం రాజయ్య ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్. ఐ.ఎన్. రమాకాంత్ తెలిపారు

## గడి పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం

- చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన చైర్మన్ తిరుమల వసంత గంగాధర్

**కోరుట్ల జూన్ 24 (ప్రజాతీర్పు)**



కోరుట్ల మండలంలోని కల్లూరు రోడ్డులో ఉన్న ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ గడి ప్రాథమిక పాఠశాలలో నేడు ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల వసంత గంగాధర్ ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు.కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వి. మంగ అధ్యక్షత వహించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి జి. నరేశం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణచందర్, ధనలక్ష్మి, సుమలత, రాజ్‌కుమార్‌తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారుల విద్యా ప్రస్థానానికి ఈ కార్యక్రమం శుభారంభంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో గడి పాఠశాల ముందంజలో నిలుస్తోందని అతిథులు ప్రశంసించారు.



## విద్యుత్ ఉద్యోగుల భద్రతకై వన్ మినిట్ రూల్ పాటించాలి.

- జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 24.**

ఇటీవల ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రమాదాల నివారణ కోసం ఏ పనినైనా చేసేముందు వన్ మినిట్ రూల్ ని తీసుకువచ్చారు దీని ఉద్దేశం విద్యుత్ ఉద్యోగులు ఏ పనినైనా మొదలుపెట్టేముందు ఆ యొక్క పరిసరాలలో విద్యుత్ సరఫరా లేదని నిర్ధారించుకున్న తర్వాతనే పనిని ప్రారంభించాలని దానివల్ల విద్యుత్ ఉద్యోగులకు ఇటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఇటీవల వన్ మినిట్ రూల్ ని ప్రతిపాదించారు దానికి సంబంధించి వన్ మినిట్ పోస్టర్ని జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ బి సుదర్శనం మెట్పల్లి డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ మధుసూదనం ఏడీలు ఏఈలు మరియు విద్యుత్ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు దాడి అమానుషం పత్రికా స్వేచ్ఛకు భంగం

- మాసాయిపేట్ మండల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్
- దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. ప్రెస్ క్లబ్ మాసాయిపేట్.

**(వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట) జూన్ 24.**



మెదక్ జిల్లాలో ఒకే రోజు మాసాయిపేట్, నార్సింగ్ మండలాల్లో అక్రమార్కుల గురించి వార్తలు ా ని న ం ద ం క ం పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని మాసాయిపేట మండల్ డిజిటల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మాసాయిపేట తాసిల్దార్ జ్ఞానజ్యోతికి వినతి పత్రం సమర్పించి, నిరసన తెలిపారు. పాత్రికేయులు మాట్లాడుతూ మాసాయిపేట జర్నలిస్ట్ మహేందర్ పై (సూర్య రేఖ విలేఖరి) పై ఆదివారం దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతికి జర్నలిస్ట్ సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. అనంతరం జర్నలిస్టు సంఘం సభ్యులు మాట్లాడుతూ సందర్భంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చినందుకు పాత్రికేయులపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మాసాయిపేట తాహసీల్దారు జ్ఞాన జ్యోతి కి వినతిపత్రం అందజేసిన మాసాయిపేట మండల్ డిజిటల్ మీడియా అసోసియేషన్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు విజయ్ కుమార్ , ఎండి ఫసియోద్దీన్, భూపాల్ , విఠల్, చేపూరి సాయి, వంజరపు ఎల్లం తదితరులు పాల్గొన్నారు .

## రాజన్న కోడెలు రైతులకు పంపిణీ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 24:**



వేములవాడ తిప్పాపూర్ గోశాలలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన కోడెలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారి తో కలిసి రైతులకు పంపిణీ చేశారు. కోడె మొక్కులు చెల్లించే విశిష్ట సంప్రదాయం రాజన్న సన్నిధికే ప్రత్యేకం అన్నారు. రైతులు అందుకున్న కోడెలను వ్యవసాయ అవసరాలకే వినియోగించి, సంరక్షించుకోవాలనీ సూచించారు. గోశాల అభివృద్ధి కోసం మర్రిపల్లిలో 40 ఎకరాల స్థలం కేటాయించి, అధునాతన సదుపాయాలతో గోశాల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు..

# భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి


**(వినోద్, ప్రజా తీర్పు, కలెక్టరేట్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) జూన్ 24**

సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను మూడవ విడతగా స్థలాన్ని ఇచ్చిన రైతులకు డిఆర్ఓ మాలతితో కలిసి కలెక్టర్ 86 కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని తెలిపారు.



# మహిళా, బాలల రక్షణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- మహిళా, బాలల పట్ల వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.
- పరిధితో సంబంధం లేకుండా కేసులు నమోదు చేసి తక్షణమే స్పందించాలి.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు.







**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్24**

మహిళలు, బాలల భద్రత మరియు రక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ భరోసా టీమ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని పోలీస్ అధికారులు, శిశు సంక్షేమ శాఖ, మహిళా సంక్షేమ శాఖ, జిల్లా చైల్డ్ లైన్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులతో ఎస్పీ గారు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళా, బాల బాధితుల పట్ల అధికారులు మానవతాదృక్పథంతో వ్యవహరించాలి. మహిళలు, బాలలపై దాడులు, వేధింపులు, లైంగిక దాడుల వంటి ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి బాధితులకు నైతిక అండగా నిలవాలి, వారిలో భరోసా, ధైర్యం కల్పించాలి అన్నారు. పోలీస్ భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడి, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు. ఇలాంటి కేసుల దర్యాప్తులో భాగంగా వాంగ్మూలాలు, సాక్ష్యాలను నమోదు చేయడంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్టు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ బాధితులకు త్వరగా న్యాయం అందేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులు ఏ పోలీస్ స్టేషన్‌కు వచ్చినా, స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా (వతీశీ ఖీ×=) తక్షణమే కేసులు నమోదు చేసి, వారికి తగిన రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను తెలిపినారు. మహిళలు, బాలల రక్షణలో నిర్లక్ష్యం వహించకుండా, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. మహిళలు బాలల పట్ల వేధింపులు జరిగినట్లయితే డయల్ 100, 112, హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలి, పిర్యాదులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా జువెనల్ ప్రోహిబిషన్ అధికారి, డిసిపిఓ రవి కుమార్ ఇతర అధికారులు చైతన్య, బిక్షం, పోలీస్ భరోసా సెంటర్ మహిళా ఎస్ఐ మౌనిక, ఏఎస్ఐ సైదాబి, చైల్డ్ కేర్ హెల్ప్ లైన్ అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది**

**( కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 24:**

వేములవాడ పట్టణంలోని గంగాపుత్రుల ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, గంగపుత్రులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గంగపుత్రులు, స్థానిక ప్రజలు, మహిళలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాధవి రాజు,నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్ , గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పరిశయ్య, పంపరి దేవయ్య,కూర దేవయ్య, గంగపుత్ర యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర బాలరాజు, పంపరి గోపాల్ , కూర లచ్చయ్య,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమానికి మరో అడుగు - ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

**బోడుప్పల్, జూన్ 24: ( ప్రజాతీర్పు )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం 4 వార్డుల పరిధిలోని 17 పంపిణీ కేంద్రాల్లో ఒకేసారి ప్రారంభించబడటం విశేషం. ఈ పథకం కింద మొత్తం 23,694 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)కు చెందిన మహిళలు 21,889 మంది ఉండగా, ఎస్‌హెచ్‌జీ కాని మహిళలు 1,805 మంది ఉన్నారు.నేడు ప్రారంభమైన పంపిణీ కార్యక్రమం అన్ని కేంద్రాల్లో సజావుగా కొనసాగుతోంది. అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు క్రమపద్ధతిలో కేంద్రాలకు చేరుకొని చీరలను స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)జూన్ 24**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో, డాక్టర్ జగన్ మోహన్ రావు సహకారంతో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి నోటి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.దంత వైద్యులు డాక్టర్ స్నేహ,డాక్టర్ ఆకాంక్ష,డాక్టర్ ప్రియాంక విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సహకరిస్తున్న శ్రీరామ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీరామ హాస్పిటల్‌లో ప్రతిరోజూ దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.దంత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సేవలు.పొందవచ్చున్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో దంత వైద్యులు ప్రతిరోజూ అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ప్రదీప్ రెడ్డి,డెంటల్ అసిస్టెంట్ లత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

**చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ**

**కోరుట్ల జూన్ 24 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన "గో టు విలేజ్--40 డేస్" కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా బంగారి హరిదాసుకు నియామక పత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల ఆత్మగౌరవం కోసం జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని కోరారు. మాదిగల హక్కులు, అభ్యున్నతి కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు.త్వరలో జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కనక దినేష్, కొండల నరసయ్య,బంగారి అజయ్, నల్లూరి గంగారం, బొమ్మెన దశరత్, గొర్రె శ్రీనివాస్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోదాములుగా మార్చబడిన రైస్ మిల్లులు స్వాధీనం

**జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు**

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 24**

మంచిర్యాల జిల్లాలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు గోదాములుగా మార్చి అందించిన రైస్ మిల్లులను స్వాధీన పరుచుకుని సీల్ వేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ కు కేటాయించిన జిల్లాలోని హాజీపూర్ మండలం లో గల రాజరాజేశ్వర మిల్, గోదాము, జయలక్ష్మి మిల్, సాయి మణికంఠ మిల్ లను మండల తహసిల్దార్ పుష్పలత, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ముందస్తుగా స్వాధీన పరచుకుని తాళం వేసి సీల్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సిరోల్ ఆలయాల్లో కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహణ

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 24**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన మహబూబాబాద్ జిల్లా మండలం సిరోల్ శ్రీ శివాలయం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శ్రీ శివపార్వతుల కల్యాణం, అలివేలు మంగ--పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, కల్యాణోత్సవ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనుబంధ ఆలయాల పర్యవేక్షకులు జీ. శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సూగురి సురేష్, ఆలయ సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం, త్రాగునీటి సౌకర్యం, నీడ టెంట్లు, పారిశుధ్య ఏర్పాట్లు కల్పించడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, శివనామస్మరణలు, గోవింద నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.




## అడిషనల్ జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ కు వీడ్కోలు

- వికారాబాద్ జిల్లా జడ్జిగా ప్రమోషన్
- ఘనంగా సత్కరించిన న్యాయ వాదులు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 24**

మంచిర్యాల అడిషనల్ జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్,వికారాబాద్ జిల్లా జడ్జి గా ప్రమోషన్ పై వెళ్తున్న సందర్భంగా బుధవారం బెల్లంపల్లి న్యాయవాదులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్,ఆధ్వర్యంలో జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది చేను రవి కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో అడిషనల్ జిల్లా జడ్జి గా లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, అందించిన,సేవలు,అభినందనీయమన్నారు. వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో న్యాయవాదులు చిప్ప మనోహర్,మురళి, జాడి రాజేష్,కుమార్, శ్రవణ్, మాస్ సుధాకర్, జుబేర్,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐలోనూ జాతి వివక్ష

కృత్రిమ మేధ (ఏఐ) మానవుల కన్నా తెలివైనదన్న మాటను వింటున్నాం. ఎలాన్ మస్క్ ఇప్పటికే ఏఐ ఆ స్థాయికి చేరుకుందని అంటున్నారు. కానీ మానవాళి తెలివితేటలు, మేధస్సుతో పాటు అతని నుంచి అత్యంత నీచమైన కొన్ని పక్షపాతాలను ఏఐ వారసత్వంగా పొంది ఉండవచ్చని ఐక్యరాజ్య సమితి జరిపిన ఒక పరిశోధన హెచ్చరిస్తున్నది. కొంతమంది పరిశోధకులు 133 ఏఐ వ్యవస్థలను అధ్యయనం చేయగా, వాటిలో దాదాపు సగం (44 శాతం) లింగ పక్షపాతాన్ని ప్రదర్శించాయి.

# మల్లన్నపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో యాంటీ నార్కోటిక్స్ & డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) జూన్ 24**




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి పోలీస్ ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక పరంగా తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్ జూన్ 24 ప్రజా తీర్పు**




అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అన్నారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖలలో చేపడుతున్న ఏంజిఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్, బిటి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్ వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్, జీపి బిల్డింగ్, అంగన్ వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పిఎచ్ సి ల మేజర్ మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చెయ్యాలన్నారు.అర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలని, హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, అర్చులు, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి రోడ్ పనులు 85 శాతం పూర్తి చేశామని అధికారులు చెప్పగా, పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ ఫారెస్ట్ క్లియరెన్స్ చేసుకుని రోడ్ నిర్మాణం, రోడ్ వెంబడి గల పలు విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీ లను కలిసి అందరి సమక్షంలో రోడ్లపై నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ శాఖ ఆయా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం పూర్తి చెయ్యాలని తెలిపారు.గౌరవేల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను ఆయా స్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేస్తూ 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగు గుర్చి మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే రైతువేదికలలో విత్తన మేళలో రైతులు సన్న వడ్లను వేసేలా అలాగే ఎక్కువ మొత్తంలో పప్పుదినుసులు, కూరగాయలు లాంటి ఆరుతడి పంటలను వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు.



## CPI ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ శిబిరాలు జూన్ 28-30 వరకు జయప్రదం చేయండి

### రామడుగు లక్ష్మణ్ CPI జిల్లా కార్యదర్శి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 24**

తాండూరు మండలం ఐబి భగత్ సింగ్ కార్యాలయం లో ఈరోజు ఛ్రా× మండల కౌన్సిల్ సమావేశం కొండు బానేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఛ్రా× జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ గారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులు ఆర్థిక సంక్షోభాలు ,మన రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు కార్మికులు రైతులు విద్యార్థులు యువకులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులపై మూడు రోజులపాటు మంచిర్యాల జిల్లా కేంద్రశీ లో నిర్వహించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఛ్రా× రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం కునంనేని సాంబశివరావు ,మాజీ మీూా చాడ వెంకటరెడ్డి , సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ మూడు రోజుల పాటు జరిగే రాజకీ శిక్షణ తరగతులు బోధించేందుకు సంబంధిత అధ్యాపకులు హాజరవుతారు అని వివరించారు. ఈ సమావేశంలో ఛ్రా× నియోజవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యులు,సాలిగామ సంతోష్,బయ్యా మొగిలి, మాజీ ఎంపిపి కామెర మల్లయ్య, మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్,కొశాదికారి పట్టి శంకర్, వార్డు మెంబర్ కుర్షింగ తిరుపతి, సిపిఐ నాయకులు కామెర దుర్గయ్య,కొండు సాయి పాల్గొన్నారు.



## మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు

**మంథని, జూన్-24 (ప్రజాతీర్పు)**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి ప్రాంతంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను బుధవారం తొలగించారు. పూడికతీత పనులను మున్సిపాలిటీ సిబ్బంది పర్యవేక్షించారు. వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు జేసిబి సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. భారీ వర్షాలు కురిసే ముందే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చేపట్టిన ఈ పూడికతీత పనులపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం ద్వారా వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడడంతో పాటు నీటి నిల్వలు, దుర్వాసనలు, దోమల వ్యాప్తి వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయని వారు అభిప్రాయపడ్డారు.



## మహిళా గ్రామ సభ

**మంథని, జూన్-24 (ప్రజాతీర్పు)**

మంథని మండలం లోని ఏక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించిన మహిళా గ్రామ సభలో గ్రామ పరిశుభ్రత, చెత్త సేకరణ మరియు మద్యపాన సేవనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అలాగే మద్యపానాన్ని నివారించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు. సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ అధ్యక్షతన సభ నిర్వహించబడింది. మహిళలు తమ సమస్యలు, సూచనలను తెలియజేయగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

## మాజీ సర్పంచ్ పనులపై నివేదిక

- విచారణ అనంతరం డీఎల్పీఓ వెంకటేశ్వర్లు స్పష్టం చేసిన విషయాలు

**హుస్నాబాద్ జూన్ 24 ప్రజాతీర్పు**



హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ తన పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల విషయమై జిల్లా స్థానిక పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన విచారణలో మహమ్మదాపూర్ గ్రామపంచాయతీలో మొత్తం ఆరు అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తించారు. వాటిలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళి మరియు ఫైనాన్స్ కమిషన్ నిధుల కింద ఆమోదం పొందిన మూడు పనుల అంచనా వ్యయం రూ.2,56,475 కాగా, వాటికి ఇప్పటివరకు రూ.1,64,205 చెల్లించబడినట్లు తెలిపారు. మిగిలిన రూ.92,270 బకాయి ఉందని పేర్కొన్నారు. అలాగే మరో మూడు పనులు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచబడకపోవడం, సంబంధిత తీర్మానాలు మరియు అనుమతులు లేకపోవడం వల్ల వాటి బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఆ పనుల అంచనా వ్యయం రూ.3,37,268గా ఉందన్నారు. ఈ పనులకు సంబంధించిన చెల్లింపులు ప్రస్తుతం నిబంధనల కారణంగా నిలిచిపోయాయని, భవిష్యత్తులో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం చెల్లింపులు జరిపేందుకు చర్యలు తీసుకుంటామని డీఎల్పీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని, ఈ అంశంపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు.



## రామడుగులో ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు శ్రీకారం

- 2002 ఓటరు జాబితాతో వివరాల పరిశీలన
- ఇంచార్జి తహసిల్దార్ అరుణ్ కుమార్

**రామడుగు, జూన్ 24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం జూన్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు కొనసాగనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ముత్తినేని అరుణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు (బూత్ స్థాయి అధికారులు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు చేయనున్నారు. ఇంటింటి గణనలో భాగంగా కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, చిరునామా మార్పులు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలు సేకరిస్తారు. అనంతరం జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, పేర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలకు ఆగస్టు 1 నుంచి ఆగస్టు 30 వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత వివరాలను కూడా పరిశీలిస్తారు. పాత జాబితాలో పేర్లు ఉన్న వారు, ప్రస్తుతం నివాస ప్రాంతం మారిన వారు, ఇతర మార్పులు ఉన్న వారు సంబంధిత ఆధారాలతో వివరాలను సరిచేసుకోవచ్చని సూచించారు. పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగి అక్టోబర్ 1న తుది జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలని, బి ఎల్ ఓలకు అవసరమైన సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ అరుణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బంధన్ బ్యాంక్ ఎఫ్‌డీ రేట్ల పెంపు

బంధన బ్యాంక్ డిపాజిట్‌దారులకు శుభవార్తను అందించింది. ఎంపిక చేసిన డిపాజిట్లపై వడ్డీరేటును 20 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రెండేండ్లు లేదా మూడేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.95 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్న బ్యాంక్.. ఇతర ఖాతాదారులకు 7.45 శాతం వడ్డీని చెల్లించనున్నది.

## బీసీ సంఘం నాయకుడు ధర్మయ్యను కలిసిన నంబయ్య

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 24:**



పెద్దపల్లి పట్టణంలో బుధవారం ఎస్సీ ఉపకులాల నాయకుడు సలాకుల నంబయ్య, బీసీ సంఘం నాయకుడు సిహెచ్ ధర్మయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలు, సామాజిక అంశాలపై ఇద్దరు నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సామాజిక వర్గాల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని వర్గాల నాయకులు కలిసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుధాకర్, మల్లారెడ్డి, శంకర్, సంపత్, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## అమరుల స్థూపం స్థల ఆక్రమణపై రౌండ్ టేబుల్ సమావేశం..

### అన్ని పార్టీలు ప్రజాసంఘాలు పాల్గొనాలని హుస్నాబాద్ జేఏసీ పిలుపు

**హుస్నాబాద్, జూన్ 24 ప్రజా తీర్పు**

హుస్నాబాద్ అమరుల స్థూపానికి సంబంధించిన స్థల సమస్యపై చర్చించేందుకు హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య తెలిపారు. ఈ సమావేశం నేడు హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరగనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్మికులు, కర్షకులు, ప్రజాస్వామికవాదులు, విప్లవాభిమానులు, కళాకారులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

## టేకులపల్లిలో 'ఎస్ఐఆర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అవగాహన సదస్సు

- 45పోలింగ్ బూత్‌లకు బిఎల్ఏల నియామకం తప్పనిసరి
- టేకులపల్లి తహసీల్దార్ వీరభద్రం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి ) జూన్ 24**



టేకులపల్లి :మండలంలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఎస్ఐఆర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ప్రత్యేక ఓటర్ల జాబితా తీవ్ర సవరణ) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ .వీరభద్రంపిలుపు నిచ్చారు. బుధవారం టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు (బిఎల్ఏ - ఒక ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమ ప్రాధాన్యతను, ఎన్నికల సంఘం నిబంధనలను ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు.బిఎల్ఏల నియామకానికి కఠిన నిబంధనలుఈ సమావేశంలో తహసిల్దార్ వీరభద్రం మాట్లాడుతూ.. మండలంలోని మొత్తం .45 పోలింగ్ బూత్‌లకగాను ప్రతి రాజకీయ పార్టీ ఒక్కో బూత్‌కు తప్పనిసరిగా ఒక బిఎల్ఏ (దీశీశ్త్ర్ర ౧వజవశ్రీ ూ్ర్తవత్)ను నియమించాలని స్పష్టం చేశారు. అయితే ఈ నియామకాల్లో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.స్థానికత:నియమించబడే బిఎల్ఏ ఖచ్చితంగా ఆయా సంబంధిత పోలింగ్ కేంద్రంలోనే ఓటరై ఉండాలి.ఉద్యోగ నిబంధన ప్రభుత్వ ఉద్యోగులెవరూ బిఎల్ఏలుగా ఉండటానికి వీల్లేదు.రాజకీయ పార్టీలు నియమించే బిఎల్ఏలు, ప్రభుత్వ యంత్రాంగం తరఫున పనిచేసే బిఎల్ఓలకు .పూర్తి స్థాయిలో సహకరిస్తూ, క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఇంటింటి సర్వే.. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీనెల రోజుల పాటు సాగే ఈ ప్రత్యేక నిరంతర సవరణ ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు మండలంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తారని తహసిల్దార్ తెలిపారు. ప్రతి ఓటరు పేరుతో ముద్రించబడిన .రెండు ఎన్యూమరేషన్ఫారాలను.బిఎల్ఓలుఓటర్లకు అందజేస్తారు. ఓటర్లు ఆ రెండు ఫారాలను పూర్తిగా నింపి, అందులో ఒక ఫారాన్ని తమ వద్ద భద్రపరుచుకోవాలని, రెండో ఫారాన్ని తిరిగి బిఎల్ఓకు అందజేయాలని సూచించారు. ఒకవేళ సర్వే సమయంలో ఏదైనా ఇంటికి తాళం వేసి ఉంటే.. బిఎల్ఓలు ఒకేసారి నిర్ధారణకు రాకుండా, కనీసం మూడు సార్లు ఆ ఇంటికి వెళ్లి పరిశీలించిన తర్వాతే నివేదిక సిద్ధం చేయాలని నిబంధనలను స్పష్టం చేశారు. ఓటు హక్కు రక్షణలో భాగస్వామ్యం కావాలిఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం మరియు లోపాలు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమేనని తహసిల్దార్ వివరించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై, రాజకీయ పార్టీలపై ఉందన్నారు. విధివిధానాలు, నియమ నిబంధనలను పాటిస్తూ.. బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో వ్యవహరించి ఓటర్లకు అవగాహన కల్పించాలని, టేకులపల్లి మండలంలో ఈ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి విద్యా అభివృద్ధికి హెచ్ ఏ ఎల్ చేయూత

- సి ఎస్ ఆర్ నిధులతో రూ.10 కోట్ల డిగ్రీ కళాశాల నిర్మాణం.
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషికి ఫలితం

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ ) జూన్ 24



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నత విద్యా అవకాశాల విస్తరణకు మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ( హెచ్ ఏ ఎల్ ) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సిఎస్ఆర్) నిధుల కింద రూ.10 కోట్ల వ్యయంతో ధర్మపురిలో నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ ఫలితంగా బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హెచ్ ఎ ఎల్ ప్రతినిధులు, జగిత్యాల జిల్లా యంత్రాంగం మధ్య అవగాహన ఒప్పందం ( ఎం ఓ యు ) కుదిరింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, హెచ్ ఏ ఎల్ హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీ ఎ.వి. మురళీకృష్ణ, డీజీఎం (హెచ్ఆర్) శ్రీ సూర్యకాంత్ రౌత్, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్) శ్రీ ఎస్. సత్యనారాయణ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ అభ్యున్నతికి మూలాధారమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల కల్పన ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపెల్లి తదితర మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు ఈ డిగ్రీ కళాశాల వరంగా మారనుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ శ్రీ రాజాగౌడ్, మంత్రి ఓఎస్డీ శ్రీ వై.జె. విజయ్ కుమార్, జిల్లా అధికారులు, హెచ్ ఏ ఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంగ్లండ్‌ను నిలువరించిన ఘనా

వరల్డ్‌కప్‌లో వరుసగా రెండో విజయంతో నాకౌట్ చేరుకోవాలని ఆశించిన ఇంగ్లండ్‌ను ఘనా ఇబ్బంది పెట్టింది. గ్రూప్‌–ఎల్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ గోల్ లేకుండా 0–0తో డ్రా అయింది. వర్షం అంతరాయం మధ్య సాగిన ఈ పోరులో ఇంగ్లిష్ టీమ్ బంతిని పూర్తిగా తమ నియంత్రణలోనే ఉంచుకున్నా.. టార్గెట్‌పై నాలుగు సహా మొత్తంగా 19 షాట్లు కొట్టినా ఘనా బలమైన డిఫెన్స్‌ను ఛేదించలేకపోయింది. చివరి నిమిషాల్లో అనేక అవకాశాలు లభించినా వాటిని గోల్‌గా మలచడంలో ఇంగ్లండ్ విఫలమైంది. 86 నిమిషంలో ఇంగ్లండ్ ప్లేయర్ నికో రీలీ నెట్ దగ్గరి నుంచి కొట్టిన హెడ్డర్ షాట్ క్రాస్ బార్‌కు తగిలింది. రీబౌండ్ అయిన బాల్‌ను అందుకున్న కెప్టెన్ హ్యారీ కేన్ ఎడమ కాలుతో కొట్టిన షాట్ కూడా మిస్సయింది. మరోవైపు తొలి నిమిషం నుంచే ఇంగ్లండ్ ఫార్వర్డ్స్‌ను బ్లాక్ చేసి ప్రత్యర్థిని విసిగించాలన్న తమ కోచ్ ప్లాన్‌ను ఘనా పక్కాగా అమలు చేసి ఓ పాయింట్ దక్కించుకుంది.

## భారీ విజయమే లక్ష్యంగా.. నేడు బంగ్లాతో తలపడనున్న భారత్



### రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

మాంచెస్టర్: రెండు భారీ విజయాలతో టీ20 ప్రపంచకప్ వేటను ఆరంభించిన భారత మహిళల క్రికెట్ జట్టు.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం జరిగే గ్రూప్‌–ఏలో భాగంగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది. నాలుగు రోజుల క్రితం దక్షిణాఫ్రికా చేతిలో ఓడిన టీమ్‌ఇండియా.. మళ్లీ గెలుపుబాట పట్టడంతో పాటు నాకౌట్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థిపై భారీ తేడాతో గెలువాలనే లక్ష్యంతో ఉంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన.. నాలుగు పాయింట్లతో ఆస్ట్రేలియా (8 పాయింట్లు) తర్వాత రెండో స్థానాన ఉన్నా సఫారీ, బంగ్లా జట్లు సైతం అన్నే పాయింట్లతో భారత్‌కు పోటీనిస్తున్నాయి. అయితే నెట్ రన్‌రేట్ విషయంలో భారత్ (ం2.511).. సౌతాఫ్రికా (–0.546), బంగ్లా (–0.641) కంటే మెరుగ్గా ఉండటం సానుకూలాంశం. బంగ్లాతో పాటు లీగ్ దశలో ఆఖరున ఆసీస్‌తో ఆడే మ్యాచ్‌లోనూ గెలిస్తే మిగతా సమీకరణాలతో సంబంధం లేకుండా భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. కానీ ఒక్కదాంట్లో ఫలితం తేడా కొట్టినా జట్టుకు కష్టాలు తప్పవు. ఈ నేపథ్యంలో బంగ్లాపై భారీ తేడాతో గెలువడం హర్మన్‌ప్రీత్ అండ్ కో.కు అత్యంత కీలకం.

## ఇంగ్లండ్‌లో వైభవ్‌కు స్పెషల్ ట్రీట్‌మెంట్



ఐపీఎల్‌లో పవర్‌ఫుల్ బ్యాటింగ్‌తో దంచికొట్టి భారత జట్టులో చోటు దక్కించుకున్న 15 ఏండ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఇంగ్లండ్ టూర్‌లో స్పెషల్ ట్రీట్‌మెంట్ లభించనుంది. ఇంగ్లండ్‌తో వచ్చే నెలలో జరిగే ఐదు టీ20ల సిరీస్‌కు సెలెక్ట్ అయిన వైభవ్ తోడుగా అతడి తల్లిదండ్రులను బీసీసీఐ వెంట పంపిస్తుండగా.. అన్ని వేదికల్లోనూ ఆ కుర్రాడికి ప్రత్యేక చేంజింగ్ రూమ్ కేటాయించనున్నారు. ఐసీసీ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిబంధనల ప్రకారం 16 ఏండ్ల లోపు ఆటగాళ్లను పెద్దల చేంజింగ్ రూమ్స్‌లోకి అనుమతించని కారణంగా ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. మ్యాచ్ సమయంలో అతడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉంటూనే టీమ్ మీటింగ్స్‌లో పాల్గొనే అవకాశం ఉన్నప్పటికీ, దుస్తులు మార్చుకునేటప్పుడు మాత్రం ప్రత్యేక రూమ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది.

## కొలంబియా ముందుకు 1-0తో కాంగోపై గెలుపు



దక్షిణ అమెరికా ఫుట్‌బాల్‌లో మేటి జట్లలో ఒకటైన కొలంబియా ఫిఫా వరల్డ్ కప్ లో నాకౌట్ కు చేరుకుంది. కాంగో బలమైన డిఫెన్స్‌ను ఛేదించి ముందంజ వేసింది. గ్రూప్‌–కెలో భాగంగా బుధవారం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో కొలంబియా 1–0తో కాంగోపై విజయం సాధించింది. 76వ నిమిషంలో డానియోల్ మునోజ్ ఏకైక గోల్‌తో తన జట్టును గెలిపించాడు. దాంతో మొత్తం 5 పాయింట్లతో గ్రూప్‌–కెలో అగ్రస్థానంలో నిలిచిన కొలంబియా రౌండ్‌–32 బెర్తు ఖాయం చేసుకుంది. పోర్చుగల్ నాలుగో పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. తమ తొలి మ్యాచ్‌లో క్రిస్టియానో రొనాల్డో నేతృత్వంలోని పోర్చుగల్‌ను 1–1తో నిలువరించి 52 ఏండ్ల తర్వాత వరల్డ్‌కప్‌లో ఓ పాయింట్ దక్కించుకున్న 47వ ర్యాంకర్ కాంబో.. ఈ పోరులోనూ అద్భుతమైన డిఫెన్స్‌తో 11వ ర్యాంకర్ కొలంబియాను ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా ఆ టీమ్ గోల్ కీపర్ ఎంపసి.. కొలంబియాకు అడ్డు గోడలా నిలిచాడు. తొలి 20 నిమిషాల్లోనే ఐదు కష్టమైన సేవ్స్‌తో ఆకట్టుకున్నాడు. రోడ్రిగేజ్, జొహాన్ మంజికా, గుస్తవో పుయెర్టా కొట్టిన లాంగ్ రేంజ్ షాట్లతో పాటు.. కొలంబియా స్టార్ ఫార్వర్డ్ లూయిస్ దియాజ్, మునోజ్ క్లోజ్ షాట్లను కూడా అడ్డుకున్నాడు.



## నేపాల్ ప్రకృతి అందాల మధ్యలో మీనాక్షి చౌదరి..

నిత్యం సినిమా షూటింగులతో బిజీ బిజీగా ఉండే హీరోయిన్ మీనాక్షి చౌదరి తాజాగా నేపాల్ టూర్ కు వెళ్లింది. అక్కడి ప్రకృతి అందాలను మనసారా ఆస్వాదించింది. ఇదే క్రమంలో అక్కడ అందమైన లోకేషన్స్ లో దిగిన పలు ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసింది. ప్రస్తుతం తెలుగులో ది మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ల లిస్టులో మీనాక్షి చౌదరి కూడా ఒకరు. ఇటీవల ఈ అమ్మడు నటించిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ అవుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టుతున్నాయి. 2024లో మీనాక్షి నటించిన లక్కీ భాస్కర్ వంద కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఇక గతేడాది వెంకటేష్ తో కలిసి ఆమె నటించిన సంక్రాంతికి వస్తున్నాం మూవీ రూ. 350 కోట్లకు పైగా కలెక్షన్లు కూడా సాధించింది. ఇక ఈ ఏడాది సంక్రాంతికి అనగనగా ఒక రాజు సినిమాతో మరో బ్లాక్ బస్టర్ అందుకుందీ ముద్దుగుమ్మ. ఈ మూవీ కూడా రూ. 100 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించింది. ఆమె కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. స్తుతం అక్కినేని నాగార్జునతో కలిసి వృషకర్మ అనే హారర్ థ్రిల్లర్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది మీనాక్షి. విరూపాక్షి సినిమాతో అందరి దృష్టి ఆకర్షించిన కార్తీక్ దండు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ లో బిజీగా ఉంటోన్న మీనాక్షి తాజాగా నేపార్ వెకేషన్ కు వెళ్లింది. అక్కడి ప్రకృతి అందాలను మనసారా ఆశీర్వదించి. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆమెనే స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారాయి.

## రోజా పువ్వుతో మ్యాడ్ బ్యూటీ ఫోటోలు







## నెగెటివ్ ప్రచారానికి దూరంగా ఉండాలి!

వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ 8వ ఫిలిం, టీవీ డైరెక్టరీ మరియు డిజిటల్ మీడియా అవార్డ్స్ ప్రదానోత్సవం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత కేఎస్ రామారావు, తమ్మారెడ్డి భరద్వాజ్, అంబికా కృష్ణ, మాదాల రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేఎస్ రామారావు మాట్లాడుతూ.. డిజిటల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సినిమాల విషయంలో మితిమీరిన నెగెటివ్ ప్రచారానికి దూరంగా ఉండాలని సూచించారు. నేటి సమాజాన్ని సోషల్‌మీడియా ఎంతగానో ప్రభావితం చేస్తున్నదని, కంటెంట్ క్రియేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తమ్మారెడ్డి భరద్వాజ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో పలువురు టీవీ ఆర్టిస్టులు, డిజిటల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు అవార్డులను అందించారు.



## దక్షిణాదిలో ఆ స్వేచ్ఛ లేదు!



దక్షిణాది సినీరంగంపై అగ్ర కథానాయిక తమన్నా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది సినిమాల్లో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుందని, కథానాయికల్ని గ్లామరస్‌గా చూపించడానికే అధిక ప్రాధాన్యతనిస్తారని తమన్నా వ్యాఖ్యానించింది. 'హిందీ చిత్రసీమలో రెండు రకాల నటులుంటారు. కొందరు అభినయప్రధాన పాత్రల్ని ఎంచుకొని కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటారు. మరికొందరేమో కేవలం గ్లామర్‌కే పరిమితమవుతారు. బాలీవుడ్‌లో ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. కానీ దక్షిణాదిలో మాత్రం నటన, గ్లామర్‌ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది' అని తమన్నా పేర్కొన్నది. ఆమె మాటలపై దక్షిణాది అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తెలుగు, తమిళం ద్వారానే స్టార్‌డమ్‌ను సంపాదించుకొని విశ్వాసం లేకుండా ఇలాంటి మాటలు మాట్లాడటం తగదని నెటిజన్లు సోషల్‌మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020